

కోటగిరి మండలకేంద్రంలో బారులుతీరిన ఓటర్లు

# ఓటెత్తారు..

జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

- ఉత్సాహంగా ఓటేసిన కొత్త ఓటర్లు
- ఆదర్శ బూత్‌లు.. వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు
- ఓటు హక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థులు

**అసెంబ్లీ ఎన్నికల పోలింగ్** జిల్లాలో గురువారం ప్రశాంతంగా ముగిసింది. యువత, వృద్ధులు, దివ్యాంగులతోపాటు కొత్తగా ఓటుహక్కును నమోదు చేసుకున్న వారు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారు. పట్టణ ప్రాంతాల కన్నా గ్రామీణ ప్రాంతాలవారు ఓటేసేందుకు ముందుండడం విశేషం. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా, ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం అధికారులు వీల్‌చైర్లు, వాహనాలు తదితర సదుపాయాలు కల్పించారు. ఆదర్శ పోలింగ్ కేంద్రాలతోపాటు మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా బూత్‌లను ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులు తమ ఓటుహక్కును వినియోగించుకుకొని స్ఫూర్తి చాటారు. కొన్ని కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరగా.. ఓటు వేసేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. సాయంత్రం ఐదు గంటల వరకు క్యూలో ఉన్న ప్రతిఒక్కరికీ అధికారులు ఓటు వేసేందుకు అనుమతిచ్చారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. బందోబస్తును సీపీ కల్మేశ్వర్ పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

– నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 30


చంటి పిల్లలతో ఓటు వేసేందుకు వచ్చిన తల్లులు


ముంబై నుంచి వచ్చి వేల్పూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న దంపతులు




పొతంగల్ మండలం కల్లూర్ గ్రామంలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధులు


డోంగ్లీ మండలం సిర్పూర్ గ్రామంలో ఓటు వేసిన జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్


భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


జుక్కల్ మండలం డోన్‌గావ్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి హన్మంత్ షిండే, కుటుంబ సభ్యులు



లింగంపేట్ మండలం నల్లమడుగు గ్రామంలో ఓటు వేస్తున్న ఎల్లారెడ్డి అభ్యర్థి జాజాల సురేందర్


మహ్మద్‌నగర్‌లో ఓటువేసిన కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ-రాజు దంపతులు, కుటుంబ సభ్యులు


మాక్లూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, కుటుంబ సభ్యులు



నగరంలోని ఎస్ఎఫ్ఎస్ వద్ద ఏర్పాటుచేసిన ఆదర్శ మహిళా పోలింగ్ బూత్


రుద్రూర్ మండలం బొప్పారం గ్రామంలో..


నగరంలోని దుబ్బ పోలింగ్ కేంద్రం వద్ద..


జక్రాన్‌పల్లి మండలం మనోహరాబాద్‌లో ఓటుహక్కును వినియోగించుకున్న యువకులు


నగరంలోని క్రీసెంట్ స్కూల్ బూత్ వద్ద బారులు తీరిన ముస్లిం మహిళా ఓటర్లు


సిరికొండలో ఓటు హక్కును వినియోగించుకున్న యువ ఓటర్లు




చందూర్‌లో ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధుడు, దివ్యాంగుడిని బూత్‌లోకి తీసుకెళ్తున్న సహాయకులు


నగరంలోని అక్షరధామ్ పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న మహిళలు